షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 347 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 5 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 347 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 5 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు

- మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా
- సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం
- నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడి
- ఉప ఎన్నికలపై ఈసీ కీలక నిర్ణయం



2

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం



- బస్సు లోయలో పడడంతో 36 మంది దుర్మరణం
- సోమవారం ఉదయం మార్చులా వద్ద యాక్సిడెంట్
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు
- రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

2



## వెంటిలేటర్‌పైన వైసీపీ...

- ఇరిగేషన్‌ను జగన్ గాలికొదిలేశారు.. మంత్రి నిమ్మల ధ్వజం
- ఈనామ్ పని చేయకపోతే వెంటనే ఆఫ్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేశామని
- ఉల్లి రైతుకు ఒక్క రూపాయు కూడా నష్టం జరగకూడదు
- వినియోగ దారుడుకి భారం కాకుండా మేలు జరిగేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని

# ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా

- ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే రూ. 7 కోట్లు
- రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లకు ప్రోత్సాహకం పెంపు
- ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంపు
- రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీ రూపకల్పన
- స్పోర్ట్స్ ఫర్ ఆల్ విధానంతో నూతన క్రీడా పాలసీకి సీఎం చంద్రబాబు ఆమోదం
- కొత్త స్పోర్ట్స్ పాలసీపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి**


ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్లు ప్రోత్సాహకం ఇవ్వాలని నిర్ణయించారు. రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లు ఇవ్వనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో - మిగతా3లో



2

## జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

- ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుంది
- రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరింది
- ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది
- గిరిజన అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనది
- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు




## ఏపీ టెట్ ఫలితాల విడుదల..

- అర్హత సాధించిన అభ్యర్థులకు లోకేశ్ శుభాకాంక్షలు
- టెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి లోకేశ్
- అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్.. 1,87,256 మంది అభ్యర్థుల ఉత్తీర్ణత
- త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామన్న లోకేశ్



## మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

- వచ్చే నెల 31లోపు టెండర్లు పూర్తి
- హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లు
- సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు క్లోజ్
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

**అమరావతి**

అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 39 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని... ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి - మిగతా3లో

## నేను హోమ్ మంత్రిని అయితే ఇలా ఉండదు



- నేను హోంశాఖను తీసుకున్నానంటే...
- పోలీసులపై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సొంత నియోజకవర్గంలో పవన్ పర్యటన
- పిఠాపురం సభకు హాజరు
- పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం
- బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి అనితకు సూచన
- పరిస్థితి చేయి దాటితే తాను హోం శాఖను తీసుకుంటానని వ్యాఖ్యలు

**పిఠాపురం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సొంత నియోజకవర్గం పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్... రాష్ట్రంలోని పోలీసులపై నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వ పాలనలో గరుడ్ అనే ఎస్పీ తనపై జులుం ప్రదర్శించాడని వెల్లడించారు. ప్రజలకు అభివాదం చేస్తుంటే, కూర్చోమంటూ తనను భయపెట్టే ప్రయత్నం చేశాడని వివరించారు. అత్యాచార నిందితుల్ని పోలీసుల వేగంగా అరెస్టు చేయకపోవడంపై జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిఠాపురం పర్యటనలో ఉన్న ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రిమినల్స్‌కు కులం, మతం ఉంబోవన్నారు. అత్యాచార నిందితుల్ని అరెస్టు చేయడానికి కులం ఎందుకు అడ్డం వస్తోందని - మిగతా3లో



## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

- ఢిల్లీ సర్కారును ప్రశ్నించిన 'సుప్రీం'
- దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది
- దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు?
- వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశం

# నేను హోమ్ మంత్రిని అయితే ఇలా ఉండదు

-మొదటిపేజీ తరువాయి

ఆయన ప్రశ్నించారు. అత్యాచార ఘటనలకు హోంమంత్రి బాధ్యత తీసుకోవాలన్నారు. అదే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకుంటే పరిస్థితి వేరుగా ఉండేదన్నారు. జిల్లా అధికారులు, ఎస్పీలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారు. తాము ఎవరినీ వెనకేసుకు రావడం లేదని మీరు కూడా వెనుకేసుకురావొద్దని స్పష్టం చేశారు. మాది ప్రతీకార ప్రభుత్వం కాదని .. అలాగని చేతకాని ప్రభుత్వం కాదన్నారు. శాంతిభద్రతలు చాలా కీలకమైనవని పవన్ కల్యాణ్ అన్నారు. సమాజంలో చిచ్చు పెట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భావ ప్రకటనా స్వేచ్ఛ అంటున్నారని విమర్శలు గుప్పించారు. పదే పదే మాతో చెప్పించుకోవద్దని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు జరుగుతున్న తప్పిదాలన్ని గత ప్రభుత్వ వాసరత్వాలేనన్నారు. పవన్ కల్యాణ్ ఇదే సమావేశంలో ఇసుకతో పాటు ఇతర విషయాల్లో జరుగుతున్న అంశాలు, వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా ఇప్పుడు జరిగితే సహించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ తాను హోంమంత్రిని అయితే అనే ప్రస్తావన రావడం కలకలం రేపుతోంది. అదే సమయంలో హోంమంత్రి అనిత కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన తమది ప్రతీకార ప్రభుత్వం కాదని అలా అని చేతకాని ప్రభుత్వం కూడా కాదని చెప్పారు. గత ప్రభుత్వం తీరువల్లే ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. క్రైమ్ కూడా వారసత్వంగా వచ్చిందని అన్నారు. ఆ రోజున సీఎం సతీమణినే అసెంబ్లీలో దూషించారని గుర్తు చేశారు. తన ఇంట్లో వాళ్లను సైతం దూషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రోజు డీజీపీ కానీ ఇతర అధికారులు కూడా ఒక్కసారి మాట్లాడలేదన్నారు. తనను కూడా చంపేస్తామని బహిరంగంగా చెప్పారని వ్యాఖ్యానించారు. రక్షణ కలిగిన తననే హెచ్చరించినప్పుడు రోడ్డునపోయే వారి పరిస్థితి ఎలా ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ లో పెట్టాలని పోలీసు అధికారులకు



చెబుతున్నామని అన్నారు. కానీ అధికారులకు ఆ అలవాటే పోయిందన్నారు. అరెస్ట్ చేయాలంటే కులం గురించి మాట్లాడుతున్నారని, ఐపీఎస్ లు కదా మీరు చదువుకుంది అన్నారు. మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేస్తే కులం ఎందుకు వస్తుందని అన్నారు. క్రిమినల్స్ ను కులం పేరుతో వెనకేసుకురావాలని చట్టాలు చెబుతున్నాయా? అని మండిపడ్డారు. నేరస్థులకు అసలు కులమే ఉండదని మండిపడ్డారు. అనిత హోంమంత్రిగా సమర్థంగా పని చేయడం లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏపీలో పలు చోట్ల అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి.

క్రిమినల్ కు కులం ఉండదు, క్రిమినల్ కు మతం ఉండదు... పోలీసు అధికారులకు ఎన్నిసార్లు చెప్పాలి? ఒకడ్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందంటారు... కులం సమస్య ఎందుకు వస్తుంది? మూడేళ్ల ఆడబిడ్డను రేప్ చేస్తే కులాన్ని వెనుకేసుకొస్తారా మీరు? ఏం మాట్లాడుతున్నారు మీరు? మీరు ఐపీఎస్ చదివారు కదా... ఇండియన్ పీనల్ కోడ్ ఏం చెబుతోంది మీకు? క్రిమినల్స్ ను వెనకేసుకురమ్మని భారతీయ శిక్షా స్మృతి చెబుతోందా మీకు? పోలీసు అధికారులు మారాలి... ఇదే మీకు చివరి హెచ్చరిక!

పోలీసు అధికారులకు చెబుతున్నాను, డీజీపీ గారికి కూడా చెబుతున్నాను... ఇంటెలిజెన్స్ అధికారులకు, జిల్లా ఎస్పీలకు చెబుతున్నాను... జిల్లా కలెక్టర్లకు చెబుతున్నాను... అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ చాలా కీలకమైనది. హోంశాఖ మంత్రి అనిత గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వైసీపీ వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు రౌడీల్లా వ్యవహరిస్తుంటే మీరేం చేస్తున్నారు? ఆడబిడ్డలను అవమానిస్తుంటే మీరు చర్యలు తీసుకోరా? మీరు బాధ్యతగా వ్యవహరించండి... చట్టపరంగా బలంగా వ్యవహరించండి.

నేను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని... హోంమంత్రిని కాను. పరిస్థితి చేయిదాటితే నేనే హోంశాఖను తీసుకుంటాను... నేను హోంశాఖను తీసుకుంటే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ లా వ్యవహరిస్తాను. డిప్యూటీ సీఎం పదవి పోయినా ఫర్వాలేదు... ప్రజల కోసం పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను.

ఇళ్లలోకి వచ్చి రేప్ లు చేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు... అది భావప్రకటనా స్వేచ్ఛ అని వైసీపీ నేతలు అంటున్నారు. తెగేదాకా లాగకండి... ఈ ప్రభుత్వానికి సహనం ఎంతుంటుందో, ఈ ప్రభుత్వానికి తెగింపు కూడా పదింతలు ఎక్కువ ఉంటుంది. అధికారంలో ఉన్నాం కాబట్టే సంయయనం పాటిస్తున్నాం... చేతకాక కాదు" అని పవన్ స్పష్టం చేశారు.

వీటిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారా లేదా అన్న అంశంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పిఠాపరంలోనూ ఓ టీడీపీ నేత మహిళపై అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఆయనను అరెస్టు చేశారు. పవన్ కల్యాణ్ ఒక్క పిఠాపురం గురించి మాత్రమే కాకుండా.. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలపై స్పందించారని అంటున్నారు. అయితే అత్యాచార నిందితుల్లో అరెస్టులు ఆలస్యం అవుతున్న విషయాన్ని పవన్ ప్రస్తావించారని.. అంటున్నారు. ఏదో కేసు విషయంలో పవన్ కల్యాణ్‌కు కులం కారణంగా నిందితుల్ని అరెస్టు చేయలేదన్న సమాచారం అంది ఉంటుందని .. అదుకే ఆయన ఇలా స్పందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పవన్ స్పందనతో పోలీసులు అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా

-మొదటిపేజీ తరువాయి

సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్ లో గ్రేడ్ 3 కోచ్ ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ప్రతిపాదించారు.


పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా...దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి



సూచించారు. అలాగే ఒలంపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ ఫిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదే విధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడా పాఠశాల గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్ లో ఏపీ నుండి జట్లు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఏపీకి వరంగా సముద్ర తీరం, కొండలు, అడవులు ఉన్నాయని.. మౌంటెయిన్ బైకింగ్, వాటర్ స్పోర్ట్, నేచర్ ఫోటో గ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని...అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్ గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని...ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని...వారు ఒలంపిక్స్ లో కూడా సత్తా చాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు....స్వచ్ఛంధంగా ఆసక్తి చూపే వ్యక్తులు, సంస్థల ద్వారా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ టెట్ ఫలితాల విడుదల..

ఏపీలో ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్ 2024) ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అక్టోబర్ 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించారు. తాజాగా ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. నిజానికి ఈ నెల 2నే ఫలితాలు విడుదల కావాల్సి ఉండగా తుది కీ వెల్లడిలో ఆలస్యం కారణంగా నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ఎక్స్ ద్వారా స్పందించారు. రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్‌లో నిర్వహించిన టెట్ -2024 ఫలితాలను ఈరోజు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 3,68,661 మంది హాజరుకాగా, అందులో 1,87,256 ( 50.79 శాతం) మంది అర్హత సాధించినట్టు తెలిపారు. ఫలితాలను (%ష్ట్రజూం://ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా తెలుసుకోవచ్చన్నారు. నిరుద్యోగ టీచర్లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.




## మంత్రి నిమ్మల వల్లే అది సాధ్యం

**కర్నూలు, నవంబర్ 4:** వైసీపీ ప్రభుత్వం ఉండి ఉంటే బుడమేరు గండ్లు పూడ్చడం అంతా ఆశామాషి కాదని.. మంత్రి నిమ్మల రామానాయుడు వల్లే సాధ్యమైందని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని మౌర్య హోటల్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన ఎన్డీఏ కూటమి పక్షాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు పొలిటికల్ గవర్నేన్స్ అన్నారని.. ఏ పని ఉన్నా పక్కాగా చేయాలని అన్నారన్నారు. ఎన్నికల్లో జనసేన, బీజేపీ కూడా బాగా పని చేశాయని చెప్పుకొచ్చారు. తమతో పని చేయించుకునే హక్కు కూటమి శ్రేణులకు ఉందని.. కార్యకర్తలు వెంటపడి మరీ పని చేయించుకోవాలన్నారు. జిల్లా నుంచి 2.50 లక్షల మంది వలసలు వెళ్తున్నారన్నారు. వచ్చిన ప్రతి పారిశ్రామిక వేత్తను కర్నూలులో పరిశ్రమలు పెట్టమని అడుగుతున్నామన్నారు. 20 ఏళు టీడీపీ కూటమి ప్రభుత్వం ఉండాలని ఆకాంక్షించారు. చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. " మన ఓటమి కోసం పని చేసిన వాళ్లను జనసేన, బీజేపీ పార్టీల్లో సెల్టర్ కోసం వెళ్తున్నారు.. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి" అని మంత్రి టీజీ భరత్ సూచించారు.



## మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు పూర్తి

-మొదటిపేజీ తరువాయి



పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మద్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు,ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ద చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29 న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ది పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అమరావతి అభివృద్ది పనులకు సంబందించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను మరియు బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు,ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తామని వెల్లడించారు.

వారికి ఆ స్వేచ్ఛ ఉంది.. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి నారాయణ అలర్ట్!

నేను హోం మంత్రిని అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి పోర్ట్‌పోలియోపై స్పందించే స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను అలర్ట్‌గా తీసుకోవాలని అప్రమత్తం చేశారు. సీఎం చంద్రబాబు అందర్నీ కో ఆర్డినెట్ చేయగలరని స్పష్టం చేశారు.

## వెంటిలేటర్‌పైన వైసీపీ

**కర్నూల్:** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంత్రులు, టీజీ భరత్, నిమ్మల రామానాయుడు ఇవాళ(సోమవారం) సందర్శించారు. ఉల్లి రైతులతో మాట్లాడి గిట్టుబాటు ధర సమస్యల గురించి మంత్రులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఉల్లి రైతుకు ఒక్క రూపాయి కూడా నష్టం జరగకూడదని, వినియోగ దారుడుకి భారం కాకుండా మేలు జరిగేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.



ఈనామ్ పని చేయకపోతే వెంటనే ఆఫ్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో 52 వేల టన్నుల ఉల్లి వస్తే దానికి నాలుగు రేట్లు అధికంగా 2.5 లక్షల టన్నుల ఉల్లి అధికంగా వచ్చిందని తెలిపారు. గతంలో కంటే 4 రేట్లు దిగుబడి అధికంగా వచ్చినా, వైసీపీ పాలనలో ధరలకంటే కూటమి ప్రభుత్వంలో ఎక్కువ ధర రైతులు పొందారని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో హార్టికల్చర్ , డ్రిప్ ఇరిగేషన్ వంటివి అన్నింటినీ గాలికొదిలేశారని మండిపడ్డారు. రాయలసీమ బిడ్డ అని చెబుతూనే ఇరిగేషన్‌ను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. దళారులు సిండికేట్ అవ్వకుండా కోడుమూరులో కూడా ఉల్లిమార్కెట్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

### వెంటిలేటర్‌పైన వైసీపీ: నిమ్మల

కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రిగా రావడం అదృష్టంగా భావిస్తున్నానని.. ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే స్వభావం రాయలసీమ వారిదని జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఇరిగేషన్ మినిస్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. వెనకబడిన కర్నూలు జిల్లాకు సేవలు అందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 93 శాతం స్ట్రైక్ రేటులో ఎలా గెలిచామో.. రాబోయే ఎన్నికల్లో కూడా అదే స్ట్రైక్ రేట్ రావాలన్నారు. వైసీపీ వెంటిలేటర్ పైన ఉందని.. అబద్దాల బ్రతుకే జగన్ జీవనమంటూ వ్యాఖ్యలు చేశారు. నాయకు మధ్య.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సోషల్ మీడియా పని చేస్తోందని మండిపడ్డారు. నీటి సంఘాల ఎన్నికల్లో మూడు దశల్లో ఉంటాయని... అన్నింటా గెలవాలన్నారు. సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీ ఎన్నికల్లో 6 వేల పదవులు భర్తీ అవుతాయని.. ఇప్పటి నుంచే నాయకులు సన్నధం కావాలని పిలుపునిచ్చారు. కో-ఆపరేటీ సంఘాలకు ఎన్నికలు వెళ్లాలని కూడా ఉందన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఇసుక వ్యాపారం చేయరాదని.. అమల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా లూటీ చేయడంతో గ్రీన్ ట్రిబ్యునల్ కేసుల వల్ల కొన్ని ఇబ్బందులు పడుతున్నామన్నారు. గోదావరి జిల్లాలో ఒక్కో రీచ్‌కు రూ.30 కోట్లు కట్టేలా గత ప్రభుత్వంలో చేసిందని.. ఆ డబ్బును కట్టలేక కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అక్రమ వ్యాపారం చేస్తే తన మన అన్న బేదం లేకుండా అందరిపై చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారన్నారు. ' ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరం ఉంది. 8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. 2 లక్షల ఎకరాలకు నీళు అందడంలే. నాడు ఎన్టీఆర్.. నేడు చంద్రబాబు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారు. అసంపూర్తిగా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు వైసీపీ చేసింది జీరో.. 2021లో టెండర్లలో పిలిచి మూడు రూపాయల పని చేయలేదు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. మన ప్రభుత్వం రాగానే రూ. 2500 కోట్లు మంజూరు చేసి.. తక్షణమే పనులు చేపట్టామన్నారు. వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్, హంద్రీ నీవా డిస్ట్రిబ్యూషన్, అలగనూరు, గాజులదిన్నె, గురురాఘవేంద్ర ప్రాజెక్టు.. వీటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది" అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడితో పాటు కూటమి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఎంని కలిసిన వేమిరెడ్డి దంపతులు

ప్రశాంతిరెడ్డికి టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించడంపై ధన్యవాదాలు


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం


# సాగునీటి ప్రాజెక్టులతో జిల్లా అభివృద్ధి సాధ్యం

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
జిల్లా సమీక్ష మండలి సమావేశంలో
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి
ఆనం రామనారాయణరెడ్డి
పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన
పనులు రెండు నెలల్లో పూర్తి
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా
వెలిగొండ పూర్తయితే సుమారు 4.50 లక్షల
ఎకరాలకు సాగునీరు,
22 లక్షల మంది ప్రజలకు తాగునీరు
ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి
ప్రభుత్వ అతిథి గృహాలు దెబ్బతిన్నాయి
ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య
ఒంగోలు డైయిరీని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది
రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ
చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ
పోతురాజు కాలువ పై సమగ్ర విచారణ చేపట్టాలి
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు
భూ ఆక్రమణ కేసులు పరిశీలించాలి
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 4)
ప్రకాశం జిల్లా పూర్తిగా వర్షాధారం పై ఆధారపడిన జిల్లా అని, రైతులందరూ అబివృద్ధి చెందాలన్నా, బీడు భూములను వినియోగంలోకి తీవాలన్నా జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్ట్సను పూర్తి చేసుకున్నప్పుడే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్ పాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, బిఎన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి అజెండా అంశాలపై చర్చించగా, పలువురు ఎమ్మెల్యేలు పలు సమస్యలను మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## పలు కేసులలో ముద్దాయిలు అరెస్ట్

పొదిలి సిఐ, ఎస్ఐ, సిబ్బందిని
అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 4)
పలు కేసుల్లో నిందితులుగా ఉన్న ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. గంజాయి మీద ప్రత్యేక నిఘా ఉంచాలనే ఆదేశాల మేరకు దర్శి డిఎస్పీ బి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లుకి రాబడిన సమాచారం మేరకు పొదిలి ఎస్ఐ వి వేమనతో పాటు వారి సిబ్బంది కలిసి పొదిలి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వెనుక గల ఫ్లాట్స్ వేసిన ఖాళీ స్థలం వద్దకు వెళ్ళి, అక్కడ వున్న ముద్దాయిలను పట్టుకొని, మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారించగా వారిలో మహేది హుస్సేన్ 1.350 కేజీల గంజాయి తీసుకుని వచ్చి, దానిని మిగిలిన ముద్దాయిల ద్వారా అమ్మించి సొమ్ము చేసుకుందామనే ఆలోచనతో ఉండగా, సిఐ వారిని పట్టుకుని వారి వద్ద నుండి 1.350 కేజీల గంజాయి, రూ.6,700 నగదును స్వాధీన పరుచుకున్నారు. తదుపరి వారిని విచారించగా, షేక్ కృపారావు మొత్తం 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా అతని వద్ద నుండి సుమారు 255 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి వేణుగోపాల్‌రెడ్డిని విచారించగా అతను, తరుణ్ ఇద్దరు కలిసి పొదిలిలో చేసిన దొంగతనం ఒప్పుకోగా అతని వద్ద నుండి షేక్ కృపారావు మొత్తం 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా వేణుగోపాల్‌రెడ్డి వద్ద నుండి పొదిలిలో (తరువాయి 5లో...)

## అమరావతి అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు

సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు క్లోజ్
హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు నూతన టెండర్లు
హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరిలోపు నూతన టెండర్లు
రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 4)
అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికే యుల తో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 39వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మద్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు,ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ధ చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను (తరువాయి 4లో...)

## కోడెలకు టీడీపీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుంది

కోడెల గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం వాటిల్లదు
కోడెల విగ్రహం దొంగచాటుగా పెట్టాల్సిన అవసరం లేదు
ఘనంగా కోడెల విగ్రహాన్ని అందరి సమక్షంలో ఆవిష్కరిస్తాం
మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 4)
తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి కోడెల శివప్రసాద్‌కు ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కోడెల చేసిన సేవలు వెల కట్టలేనివని పేర్కొన్నారు. కోడెల గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం వాటిల్లదని ఆయన అభిమానులకు హామీ ఇచ్చారు. పల్నాడు జిల్లాలో కోడెల అంటే తెలియని వారు ఎవరూ లేరని అలాంటి మహా నాయకుడి విగ్రహాన్ని దొంగచాటుగా అర్ధరాత్రులు పెట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే కోడెల శివప్రసాద్ విగ్రహాన్ని అన్నీ అనుమతులతో జిల్లా నాయకులందరి సమక్షంలో గౌరవప్రదంగా ప్రతిష్టిద్దామని పేర్కొన్నారు. అయితే కొన్ని శక్తులు ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు ప్రవర్తించిన సహించేది లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

# సాగునీటి ప్రాజెక్టులతో
# జిల్లా అభివృద్ధి సాధ్యం


















జిల్లాలో మత్స్యకారులు ప్రయోజనాలు దెబ్బతినకుండా తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి ప్రకాశం జిల్లా ప్రాంతానికి తమిళనాడుకు చెందిన హై స్పీడ్ మరబోట్లు రాకుండా చర్చించడంతో పాటు సమగ్రమైన నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థలు వున్నాయని వీటి అన్నింటికీ కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. జిల్లాలో సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించి లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరంలో 8.58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి పదంలో ముందు నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ

సామర్ధ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం వుందని, అందుకు అనుగుణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు డైయిరీ ని పునర్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయుటకు ప్రణాళికా బద్దంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందని ఇంచార్జిమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ నగరంలోని పోతూ రాజు కాలువ ఆధునీకరణకు 2014-19లో 89 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేయగా, 2019లో గత ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో 62 కోట్ల రుపాయలతో పనులు చేపట్టి 42 కోట్ల రూపాయలు డ్రా చేయడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఇంచార్జి మంత్రిని కోరారు. అలాగే టిడ్కో ఇళ్ళు దాదాపు 80 శాతం పనులు పూర్తీ కావడం జరిగిందని, సంబంధిత లబ్దిదారులకు ఈ గృహలపై రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని, వీరికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వగ పోగా








మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి జిల్లా సమీక్ష మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్అండ్బి శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై కూలంకషంగా ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ కల్సి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జిల్లాలో పనిచేసిన మంత్రుల పేర్లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేరు పేరునా గుర్తుచేస్తూ ప్రకాశం జిల్లా పరిపాలనలో వారి పాత్ర ఎంతో వుందని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లా పూర్తిగా వర్షాధారం పై ఆధారపడిన జిల్లా అని, రైతులందరూ అబివృద్ధి చెందాలన్నా, బీడు భూములను వినియోగంలోకి తీవాలన్నా జిల్లాలోని సాగునీటి ప్రాజెక్ట్సను పూర్తి చేసుకున్నప్పుడే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని మంత్రి అన్నారు. జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్ధం ప్రాజెక్ట్స్ ముఖ్యమైన ప్రాజెక్ట్స్ వున్నాయని, అందులో ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తీ చేసుకొంటే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తీ అయితే నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలకు సాగు, తాగు నీరు అందుతుందని మంత్రి వివరించారు. నేడు ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు అంతరించే పరిస్థితి ఏర్పడిందని, ప్రసిద్ధి చెందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన భాద్యత మనందరిపై వుందని మంత్రి అన్నారు. జిల్లాలోని చదలవాడ పశు క్షేత్రాన్ని పూర్తీ స్థాయిలో సమగ్రంగా అబివృద్ధి చేసి ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులను వృద్ధి చేసుకొనేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో 50 గోకులంలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అందుకనుగుణంగా గోకులం నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆవు నేయి ప్రాధ్యానత ఎంతో వుందని, ఏ ఆలయంలోనైనా ఆవు నేయితో కార్యకలాపాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అందువలన పశు సంపద పెంచడంలో భాగంగా గేదెలతో పాటు ఆవులను కూడా వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఆవు సంపదను వృద్ధి చేసేందుకు డ్వాక్రా మహిళలకు మరియు రైతులకు ఎక్కువ శాతం సబ్సిడీతో యూనిట్స్ మంజురుకు చర్యలు తీసుకొనేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ జిల్లాను అతీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తీ చేసేలా ప్రణాళికా బద్దంగా ముందుకు పోవడం జరుగుచున్నదన్నారు. గత నెలలో ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితిని చూడటం జరిగిందన్నారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తీ చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్థల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద జిల్లా అని, ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, మూసీ, పాలేరు నదులు ప్రవహిస్తున్నాయని అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద గుండ్లకమ్మ, రామతీర్ధం ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక ను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు వున్న జిడిపి రేటు 50,350 కోట్లను రానున్న ఐదేళ్ల కాలంలో 15 శాతం వృద్ధి తో ప్రణాలికను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో చేపట్టిన అనేక ప్రాజెక్టులకు సంబంధించిన భు సేకరణ ప్రక్రియలను పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన ప్రాజెక్టు అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయడానికి అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. స్వీకారం కార్యక్రమం కింద జిల్లాలోని అన్నీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా లో ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కంపోనేంట్ కింద 120 కోట్ల రూపాయలు మంజురుచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎస్.సి ఎస్.టి కాలనీల్లో సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే ఏర్పడిన సమస్యలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జిల్లాలో అన్ని ప్రభుత్వ అతిథి గృహాలు దెబ్బతిన్నాయని, వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు కూడా చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటిని కూడా ఆధునీకరించాల్సిన పరిస్థితి వుందని జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పాలేరు, బింగినిపల్లి చెరువులకు సంబంధించి వాటి స్టోరేజి

తీసుకున్న రుణాలకు నెల నెలా బ్యాంకులకు వడ్డీ కట్టుచున్నారని, టిడ్కో ఇళ్ళు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒంగోలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం వుందని, అలాగే రిమ్స్ లో దంత వైద్య కళాశాలను మంజూరు చేయడంతో పాటు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రిని కోరడం జరిగింది. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ, నియోజక వర్గ పరిధిలో ఎక్కువ భూ ఆక్రమణ కేసులు నమోదు కావడం జరిగిందని, వీటిని సమగ్రంగా పరిశీలించి భాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం వుందని, అలాగే తాగునీటి సమస్య కూడా ఎక్కువగా వుందని, వెనుకబడిన ఈ ప్రాంతంలో ఈబిసి సర్టిఫికేట్ జారిలో వారి ఆర్ధిక స్తోమతను దృష్టిలో వుంచుకొని జారి చేయాల్సిన అవసరం వుందని నారాయణ రెడ్డి, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో చాలా గ్రామాల్లో భూములను దేవాదాయ భూములుగా నమోదు చేయడం జరిగిందని, దాంతో ఆ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే నియోజక వర్గ పరిధిలో అనేక చెరువులకు పుడిక తీయాల్సిన అవసరం వుందని సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణంలో నియోజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే పెర్నిమిట్ట వద్ద గల 187 ఎకరాల చెరువు వుందని, ఈ చెరువును సమ్మర్ స్టోరేజి ట్యాంకు గా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని శ్రీ విజయ కుమార్, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పొదుపు సంఘాల్లో రుణాలకు సంబంధించి అనేక అవకతవకలు జరిగాయని, వీటిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. దర్శి ఎమ్మెల్యే బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాళ్ళూరుకు వెళ్ళే రహదారి పై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం త్వరగా పుర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సచివాలయాలు, ఆర్.బి.కేల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో బిల్లు లు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొగలిగుంట ట్యాంక్ పనులు త్వరగా పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వున్న చెరువులను స్తిరీకరించాల్సిన అవసరం వుందని, తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగే అవకాసం వుందన్నారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, త్వరగా వెలిగొండ ప్రాజెక్ట్ను పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివి నాగ్, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు

రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కిలోమీటర్ల కోర్ క్యాపిటల్ పరిధిలోను, బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను, క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు, ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. అమరావతి చుట్టూ బైపాస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నప్పటికీ గతంలో నిర్ణయించిన ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు.

# సీఎంని కలిసిన వేమిరెడ్డి దంపతులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)**

కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం నివాసానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా సీఎంని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. టిటిడి బోర్డు మెంబర్గా అవకాశం కల్పించడంపై సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీవారి భక్తులకు సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు.

# వీఆర్ఓ మోసం చేశాడు న్యాయం చేయండంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్4)

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామంలోని దామచర్ల ఆంజనేయులు కాలనీ నందు నివాసం వుంటున్న నక్కా లక్ష్మీ, తన కుటుంబం దగ్గర సంతనూతలపాడు వీఆర్వో రూ.60 వేలు తీసుకొని ఇబ్బంది పెడుతున్నాడని ఒంగోలు కలెక్టరేట్ వద్ద కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. వివరాలలోకి వెళితే తనకు జరిగిన అన్యాయాన్ని విచారించకుండా నాపైననే అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిస్తాను అని ఆర్.డి.ఓ. బెదిరిస్తున్నారని, వారి నుండి మాకు రక్షణ కల్పించాలని లేఖలో కోరారు. నక్కా లక్ష్మీ అను తాను మాల సామాజిక వర్గానికి చెందిన దానిని అని, తనకు వివాహం అయి ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. వారిలో ఒక అమ్మాయి చెవిటి, మూగ అంగవైకల్యంతో వుందన్నారు. మాది రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబమన్నారు. మేము ప్రతి నిత్యం కూలి పనులకు వెళ్ళి జీవనము సాగిస్తుంటాము. సాయంత్ర సమయానికి వచ్చి దేవుని సేవ చేసుకుంటూ జీవించుచున్నాము. మాది ప్రకాశం జిల్లా, ఒంగోలు కార్పోరేషన్ పరిధిలోని సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామములోని శ్రీ దామచర్ల ఆంజనేయులు కాలనీలో నివాసము ఉంటున్నాము. మా ఒంగోలు లోని మామిడిపాలెంకు చెందిన సంజీవరావు అనువారు వి.ఆర్.ఓ.గా పనిచేయుచున్నారు. అయితే 2024 ఎలక్షన్‌కు ముందు మేము "స్పందన" కార్యక్రమములో ప్రకాశం జిల్లా కలెక్టరుకి "మాకు చర్చికి పర్మిషన్ కావాలని" కోరుతూ వినతి పత్రం ఇచ్చియున్నాము. కలెక్టరు సంబంధిత సంతనూతలపాడు తహశీల్దారు వారికి ఎండార్స్ చేసియున్నారు. సదరు తహశీల్దారు మా ప్రాంతమునకు చెందిన వి.ఆర్.బి సంజీవరావుని ఎంక్వయిరీకి పంపడం జరిగినది. విచారణకు వచ్చిన సంజీవరావు 'మీకు పర్మిషన్ ఇప్పిస్తాను, దానికి మూడు లక్షల రూపాయలు ఇవ్వవలసినదిగా' డిమాండ్ చేయడం జరిగినది. తహశీల్దారును, ఆర్.డి.ఓ.ను, కలెక్టరును అందరినీ నేనే మేనేజ్ చేసి మీకు పర్మిషన్ వచ్చేలా చేస్తాను అని మమ్మలను నమ్మబలికి మభ్యపెట్టినాడు. మేము అంత ఇవ్వలేని స్థితిలో వున్నాము అని చెప్పగా చివరకు ఒక లక్ష రూపాయలకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. దానికి గాను ముందుగా రూ.50,000లు సంజీవరావుకు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత రూ.10,000లు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బును ఇచ్చి సంవత్సర కాలం అవుతుంటే ఎలక్షన్‌కు ముందు 'రేపు..మాపు' అంటూ కాలయాపన చేస్తున్నాడు. ఇతని వాలకం గమనించి ఒకరోజు తహశీల్దారు వారి కార్యాలయమునకు వెళ్ళి వి.ఆర్.ఓ సంజీవరావును కలవగా నా పైన, నా భర్త పైన దాడి చేయడానికి ముందుకు వచ్చి 'ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి' అని మమ్ములను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. దీని మీదట మేము వున్నటువంటి విషయాన్ని సంతనూతలపాడు తహశీల్దారుకి, ఒంగోలు ఆర్‌డిఓకి పలుమార్లు విన్నవించడం జరిగింది. వారి వద్ద సరియైన స్పందన లేని కారణంగా మేము గత 4, 5 నెలల నుండి ప్రతియొక్క 'స్పందన' కార్యక్రమంలో జిల్లా కలెక్టరును కలుస్తూనే ఉన్నామన్నారు. కలెక్టరు వెంటనే స్పందించి ఆర్‌డిఓకి ఎండార్స్ చేయడం జరిగింది. ఆర్‌డిఓ ప్రభాకరరెడ్డి రోజూ రేపు, రేపు అంటూ నాలుగు నెలలు కాలయాపన చేయడం జరిగింది. ఇటీవల క్రొత్తగా వచ్చిన ఆర్‌డిఓ నన్ను పిలిపించి, మా కాలనీకి వచ్చి విచారించకుండా, దళితులమని కూడా చూడకుండా మమ్ములను భయభ్రాంతులకు గురిచేసి 'మీకు పర్మిషన్ ఇవ్వము, డబ్బులు కూడా ఇవ్వము, కేసు కేసులు బనాయించి జైల్లో వెనక్కి తీసుకోండి, లేకుంటే అక్రమ పెట్టిస్తాము' అని మమ్ములను భయభ్రాంతులకు గురిచేయుట జరిగింది. దీనికి సంబంధించినటువంటి పూర్వాపరాల ఆధారాలు అన్నియునూ మా వద్ద వున్నాయి. ఈ విషయము జిల్లా కలెక్టరు వద్ద న్యాయం జరుగదు అని భావించి ముఖ్యమంత్రి తమకు, మీడియా వర్గానికి ఈ సమాచారాన్ని అందించి తగు న్యాయం జరగాలని కోరారు. మా వద్ద అక్రమంగా డబ్బులు తీసుకున్న విఆర్ఓ సంజీవరావును చట్టప్రకారం శిక్షించాలని కోరారు.

# ఎల్ఐసీ నెల్లూరు డివిజన్ ఆఫీస్ వద్ద 11న జరిగే ధర్నాకు తరలిరండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)

ఎల్ఐసీ ఏవోఐ ఏజెంట్లకు నష్టం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం, ఐఆర్డీఎఐ ప్రతిపాదించిన నూతన విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 11 న నెల్లూరు లోని ఎల్ఐసీ డివిజన్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నాడు ఎల్ఐసీ ఒంగోలు బ్రాంచి వద్ద గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్లను ఉద్దేశించి ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ నాయకులు కె బాలచంద్రం మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో ఐఆర్డీఎఐ అక్టోబర్ నుండి ప్రతిపాదించిన నూతన మార్పులు ఏజెంట్ల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వున్నాయని అన్నారు. గత అనేక సంవత్సరాల నుంచి ఏజెంట్ల కమీషన్ పెంచి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని యూనియన్ కోరుతుంది. కానీ వాటిని పట్టించుకోకుండా ఏజెంట్ల కమీషన్ మరింత తగ్గించే విధంగా చర్యలు చేపట్టడం సరైనది కాదని అన్నారు. "క్లాబ్యాక్ ఆఫ్ కమీషన్" నిబంధన విధించిన కారణంగా ఏజెంట్లు పొందిన ఆదాయాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అనేక ప్రమాదకరమైన ఐఆర్డీఎఐ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈ నెల 11 న సోమవారం ఎల్ఐసీ నెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని, ఈ ధర్నాకు ఏజెంట్లు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నెల్లూరు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకట్రావు, ఒంగోలు బ్రాంచ్ నాయకులు కే రమణరెడ్డి, డి మధుబాబు, ఎం సుబ్బారావు, సిహెచ్ నరసింహారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, బి వెంకట రమణయ్య, బ్రహ్మానందం, బాబు, అంజయ్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు పెద్దారవీడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 4)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు ఎం.కనకదుర్గ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 2వ తేదిన చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ - 14, అండర్ - 17 బాల బాలికల విభాగంలో పాఠశాల తరఫున పాల్గొన్న జి.చరణ్య, జి.వైష్ణవి,



జి.ప్రత్యూషా రెడ్డి, జి.పావని, వి.వెంకటేశ్వర్లు, ఎం.విజయ కాంత్, ఎం.సుభాష్ నాయుడులు అత్యంత ప్రతిభ కనపరిచటంతో రాక్ష స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా జట్టు తరఫున ఈ నెల 6, 7, 8 తేదిలతో పాటు ఇదే నెలలో 29, 30 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో జరిగే పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. కనకదుర్గ, ఎస్.ఎం.సి చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి. దామోదర రెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# పలు కేసులలో ముద్దాయిలు అరెస్ట్





దొంగలించిన 24 గ్రాముల గల నల్లపూసల దండ, షేక్ తరుణ్ వద్ద నుండి 24 గ్రాములు గల ఒక బంగారు నాన్‌తాడు స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. వీరితో పాటు ఆవుల బ్రహ్మయ్య వద్ద నుండి ఒక హోండా షైన్ మోటార్ సైకిల్‌ను దర్యాప్తు నిమిత్తం స్వాధీన పరుచుకొన్నామన్నారు. పై కేసులో షేక్ కృపారావు, టంగుటూరు, వినుకొండ, కందుకూరు, నెల్లూరు, బాపట్ల, తెనాలి, అద్దంకి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగ లించిన సొత్తు అయివున్నది.

**వీరి నేర చరిత్ర ఇలా**

మహేది హుస్సేన్, రావిపాటి జగదీష్ విశాఖపట్నంలో కొన్న గంజాయి తన వద్ద వుంచుకొని, జగదీష్ చెప్పినప్పుడు గంజాయి ఒంగోలుకు తీసుకొని వచ్చి ఇస్తూ వుంటాడు. ఇతనిపై కశింకోట పోలీస్ స్టేషన్, విశాఖపట్నం రూరల్ జిల్లా నందు ఒక చోరి కేసు నమోదయ్యాయి. షేక్ కృపారావు 2009 సంవత్సరం నుండి ఒంటరిగా నడుచుకొంటూ వెళుతున్న మహిళా మెడలో నుండి బంగారు చైనులను దొంగాలించినాడు. సదరు కృపారావు పై 23 దొంగతనం కేసులు నమోదు అయినవి. వడిషన వేణుగోపాల్ రెడ్డి, గతంలో కప్పరాల తిప్ప కు చెందిన మాల్యాద్రి తో కలిసి అంధ్ర ప్రదేశ్, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో దొంతనములు చేసినారు, సదరు వేణుగోపాల్‌రెడ్డి పై 15 చోరి కేసులు ఉన్నాయన్నారు. షేక్ తరుణ్, వేణుగోపాల్‌రెడ్డితో కలిసి దొంగతనం చేశాడు. ఇతని పై రెండు కేసులు నమోదయ్యాయి.

**చోరి కేసులలో రికవరీ ఇలా**

రెండు పేటల బంగారు చైను గురించి టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బంగారు రెండు పేటల తాడు గురించి తెనాలి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బంగారు నల్లపూసల దండ గురించి కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో బంగారు బొందుదారం మోడల్ చైను, గోపి మోడల్ చైన్‌ల గురించి నెల్లూరు టౌన్‌ని వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో, బంగారు నాన్ తాడు గురించి వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బంగారు చైను గురించి బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బంగారు చైను గురించి తెనాలి 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో, బంగారు చైను గురించి అద్దంకి పోలీస్ స్టేషన్‌లో, ఒక బంగారు నల్ల పూసల దండ, ఒక బంగారు నాన్ తాడు దండ గురించి పొదిలి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని తెలిపారు.

ఈ కేసులోని ముద్దాయిలను పట్టుకోవటం, చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ కనపరిచిన దర్శి డిఎస్పీ బి లక్ష్మి నారాయణ, పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్ఐ వి వేమన, పొదిలి హెడ్ కానిస్టేబుల్‌లు కె పూర్ణచంద్రరావు, షాకీర్, యస్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ లు గౌతమ్ కుమార్, కోటేశ్వరరావు, వీర్రాజు, బాల మురళిలను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించి, రివార్డ్సను ప్రకటించారు.

# కొండూరు అనిల్ బాబును పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)

నెల్లూరు జిల్లా ఇస్కపల్లెలో ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తండ్రి కోడూరు గోవిందయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్ళి కొండూరు అనీల్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా గోవిందయ్య చిత్రపటానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నివాళు లర్పించారు. కొండూరు అనిల్ బాబుకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధైర్యం చెప్పి వారి తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లు పట్టివేత ఎస్ఐ కె అంకమ్మ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 4)

మండల పరిధిలోని రాజుపాలెం జంక్షన్ నేషనల్ హైవే పై సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్రమ ఇసుక లోడుతో మూడు టిప్పర్లు నెల్లూరు వైపు నుంచి ఒంగోలు వైపు వెళుతుండగా ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తమ సిబ్బందితో రాజుపాలెం జంక్షన్ వద్ద వాటిని గుర్తించి టిప్పర్లను నిలిపివేశారు. అనంతరం తనిఖీ చేయగా వాటి వద్ద ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లుగా గుర్తించి వాటిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం మైన్స్ ఏడి ఒంగోలు వారికి వ్రాతపూర్వకంగా తెలియజేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 4)

రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో దీపం పథకం 2 కింద గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు అందజేశారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధి సమదృష్టితో చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో శ్రమిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీలలో భాగంగా దీపావళి పండుగనాడు దీపం పథకం 2ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించాడని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఇతర దేశాలలో పర్యటించి పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. రాబోవు రోజుల్లో దేశం మన రాష్ట్రం వైపు ఆసక్తిగా చూడబోతున్నారు. గడచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ అంటే ఆమడ దూరం పారిపోయిన పారిశ్రామికవేత్తలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో ఆసక్తి కనబడుస్తున్నారని అన్నారు.

# రెవెన్యూ, పోలీసు వైఫల్యం వల్లే మాదిగ రైతు చింతల శీను బలవన్మరణం



**డీఎస్పీ జాడలేదు**
**కలెక్టరేట్‌కు రెవెన్యూ రిపోర్టు రాలేదని కలెక్టర్‌కు**
**దళిత నేత నీలం నాగేంద్ర ఫిర్యాదు**
**చింతల శీను సెల్ఫీ వీడియోను మరణ వాంగ్మూలంగా పరిగణించాలి**
**చీరాల ఆర్డీఓను చిన్న జమ్మలమడక పంపిస్తానన్న కలెక్టర్**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 4)

మాదిగ రైతు చింతల శీను బలవన్మరణానికి రెవెన్యూ, పోలీసు వైఫల్యం కారణమని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కలెక్టర్ జేవీ మురళీకి ఫిర్యాదు చేశారు. సోమవారం నీలం నాగేంద్రరావు బాపట్ల కలెక్టర్ మురళిని కలసి బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి చెందిన మాదిగ రైతు చింతల శీను మరణం పై మాట్లాడారు. చింతల శీనుకు వారసత్వంగా వచ్చిన 4 ఎకరాల భూమిని మన్నేపల్లి వెంకటేశ్వర్లు, ముఠా ఆన్లైన్లో పేర్లు మార్చి ఆక్రమించారన్నారు. భూ ఆక్రమణపై చింతల శీను ఏళ్ల తరబడి తహసీల్దార్ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగాడు అన్నారు. బాపట్ల కలెక్టర్ స్పందించి తహసీల్దార్‌ను నివేదిక ఇవ్వాలని కోరుకునే నేపథ్యంలో, తహసీల్దార్ ఆక్రమణదారులకు నోటీస్ జారీ చేశారన్నారు. తహసీల్దార్ ఆదేశించిన ఆక్రమణదారులు హక్కు పత్రాలు తేలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను చీరాల ఆర్డీఓకు చూపారన్నారు. మన్నేపల్లి వెంకటేశ్వర్లు ముఠాకు కొందరు బల్లికురవ పోలీసుల సహకరించారన్నారు. భూమి వైపు వెళితే కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించారన్నారు. అగ్రకుల ఆక్రమణదారుల వేధింపులు, పోలీసు బెదిరింపులకు భయపడి చింతల శ్రీను అద్దంకిలోని తన బంధువుల ఇంటిలో అక్టోబర్ 21న పురుగుమందు తాగాడన్నారు. తన మరణానికి మండూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మారుతీ రావు, కనపర్తి అర్జున్, ముట్లూరి అంజయ్య, పరిమి సుబ్బారావులు కారణమని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుమందు తాగాడన్నారు. మొదట శ్రీనుకు అద్దంకిలోని ప్రైవేట్ హాస్పిటల్లో, తర్వాత ఒంగోలు రిమ్సొ చికిత్స చేశారన్నారు. అక్టోబర్ 28న శ్రీను మరణించాడన్నారు. శ్రీను కొడుకు భూదేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారన్నారు. రిమ్స్ వరకు వచ్చిన ఇన్చార్జి డిఎస్పి నాయక్ బాధితుడు గ్రామానికి ఇంతవరకు సందర్శించలేదన్నారు. చింతల శీను మరణం పై కలెక్టరేట్కు నివేదిక పంపాల్సిన బల్లికురవ తహసిల్దార్ ఈరోజు వరకు గ్రామాన్ని సందర్శించలేదని, బాధితులను విచారించలేదని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. అద్దంకి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 327/24గా నమోదైన ఎస్సీ ఎస్టీ కేసులో చింతల శ్రీను సెల్ఫీ వీడియోలో తన చావుకి కారకులని పేర్కొన్న మండూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు పేర్లు ఎఫ్ఐఆర్లో పోలీసులు చేర్చలేదన్నారు. అద్దంకి నియోజకవర్గం, పాత మారూటూరు నియోజక వర్గాలలో దళితులను హత్యలు చేసినా దిక్కు లేదన్నారు. కేసులు మాఫీ చేసిన అనేక ఘటనలు ఉన్నాయన్నారు. రెవెన్యూ పోలీసు సమర్థంగా వ్యవహరించి ఉంటే చింతల శీను మరణం సంభవించేది కాదన్నారు. చింతల శ్రీను మరణానికి కారణమైన భూమి సమస్యను పరిష్కరించాలని నాగేంద్ర కలెక్టర్ మురళిని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జరుగు వెంకట మురళి చీరాల ఆర్డీఓను చిన్న జమ్మలమడక గ్రామానికి పంపిస్తానని, భూమి సమస్యపై నివేదిక తెప్పించుకుంటానని, చింతల శీను మరణానికి ముందు తీసుకున్న సెల్ఫీ వీడియో పరిశీలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గంట సుబ్బారావు, దళిత నాయకులు కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్‌కు పోటెత్తిన ప్రజానీకం





(షణ్ముఖ వెలుగు , నెల్లూరు, నవంబర్ 4)

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావిజ్ఞాపనల కార్యక్రమానికి 550కి పైగా అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరినీ పలకరించి సమస్యలపై ఆరా తీస్తూ అర్జీలు స్వీకరించారు సోమిరెడ్డి, నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష, మండల అధికారులు. మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటగా వెంకటాచలంలో స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించామన్నారు. వందలాది మంది అర్జీలతో బారులుతీరారంటే గత ప్రభుత్వం ప్రజల కోసం ఏ స్థాయిలో పనిచేశారో అర్థమవుతోందన్నారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల మంజూరు, రీసర్వేలో తప్పిదాలు, భూఆక్రమణలు సంబంధించిన సమస్యలపైనే మెజార్టీ వినతులు వచ్చాయన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణాలను మధ్యలోనే నిలిపేశారు. పాఠశాలల్లో వసతులదీ అదే పరిస్థితి. శ్మశానాలకు దారులు లేవు..ఉన్నవి ఆక్రమణకు గురయ్యాయన్నారు. ప్రతి ఊరిలో సచివాలయాలు పెట్టి, ఉద్యోగులను నియమించినా ఇన్ని సమస్యలు పేరుకుపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రైతులు అవసరమైతే సర్వే చేయమని దరఖాస్తు చేస్తారు. కానీ ఎవరూ కోరని రీసర్వేను చేపట్టి రైతులను సమస్యల్లో ముంచడమెందుకోనన్నారు. పక్కా ఇళ్ల అసంపూర్ణ నిర్మాణాలపైనా పలువురు అర్జీలు ఇచ్చారు. వైసీపీ పాలనలో హౌసింగ్ శాఖను భ్రష్టు పట్టించారన్నారు. 2019కి ముందు కట్టిన ఇళ్లకు సంబంధించిన బిల్లులను కక్షపూరితంగా ఆపేశారు..దళితులు, గిరిజనులు అనే తేడా లేకుండా అందరినీ ఇబ్బంది పెట్టారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క కాలనీ నిర్మాణం పూర్తిగా జరగలేదన్నారు. ఇప్పుడున్నది ప్రజల కోసం పనిచేస్తున్న మంచి ప్రభుత్వం..ప్రతి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత మాతో పాటు అధికారులపై ఉంది. నెల రోజుల్లో సాధ్యమైన సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు.




# నేడు అత్యంత వైభవంగా చండీ హోమం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 4)

మండలంలోని కంభాలపాడు గ్రామంలో వెలసిన శ్రీ అంకాళ పరమేశ్వరి దేవస్థానం నందు మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రముఖ వేద పండితుల మంత్రోచ్ఛారణలతో చండీ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్‌లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొదట గణపతి పూజతో ప్రారంభించి కలశ స్థాపన, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనం, రక్షాబంధనం, చండీ నవార్నర్చనం, అగ్ని ప్రతిష్టాపనం, గణపతి హోమం, నవగ్రహ హోమం, లక్ష్మీనారాయణ హోమం, ప్రత్యంగిర హోమం, రుద్ర హోమం, చండీ హోమంలతో పాటు మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి తీర్థ అన్న ప్రసాద కార్యక్రమంలో నిర్వహించబడును. కావున ఈ పవిత్ర ఆధ్యాత్మిక, దైవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, భక్తులందరూ విశేషంగా పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొందగలరని వారు కోరారు.

# 15న కార్తీక దీపోత్సవం

**- నెల్లూరు గణేష్ ఘాట్ వద్ద నిర్వహణ - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)

ఈ నెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా నెల్లూరు గణేష్ ఘాట్ వద్ద అత్యంత వైభవంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సింహపురి కార్తీక దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్తీకదీపం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉదయం నుండి మహాశివునికి అభిషేకాలు పూజలు సాయంత్రం ఐదు గంటలకు మహిళల చే శోభాయాత్ర ఆరు గంటలకు హరిద్వార్ నుండి వచ్చిన అర్చకులచే గంగా హారతి అనంతరం స్వర్ణాల చెరువులో తెప్పలతో శివకృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ కార్తీక పౌర్ణమి సందర్భంగా నెల్లూరు సింహపురి కార్తీక దీపోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు గణేష్ ఘాట్ వద్ద జరుగు మహా కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి తాను పూర్తి మద్దతు ఇస్తున్నానని, ఈ కార్తీక మహా దీపోత్సవం నాడు గణేష్ ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన శివునికి ఉదయం నుండి అభిషేకాలు పూజలు వుంటాయని,సాయంత్రం 5గంటలకు మహిళలుతో శోభాయాత్ర నిర్వహిస్తారని,6 గంటలకు గంగా హారతి ఉంటుందని ఈ గంగా హారతి హరిద్వార్‌లో గంగా హారతి ఇచ్చే అర్చకులచే నిర్వహిస్తారని అనంతరం స్వర్ణాల చెరువులో తెప్పలతో శివాకృతి ఏర్పాటు చేస్తారని ఈ కార్యక్రమాలన్నీ కూడా కన్నుల పండుగగా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు.



# పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు

**అందించడమే మా లక్ష్యం**
**సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 4)

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో టేబుల్ అజెండాగా మాచర్ల పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పాల్గొని టెండర్లు దక్కించుకొని పనులు ప్రారంభించని టెండర్లను రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు నీరును అందించే పంప్ హౌస్ కు సంబంధించి విద్యుత్ పరికరాలు కొనుగోలుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు పురపాలక సంఘ పరిధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మాచర్ల పట్నంలో వీధులు వెంట తిరుగుతున్న వీధి కుక్కల వలన ప్రజలకు రాబిస్ వ్యాధి సోకకుండా ఉండేందుకు వాటికి వ్యాక్సిన్ వేసేందుకు అందుకు అవసరమైన వ్యాక్సిన్ కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు కొరకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పురపాలక సంఘ పరిధిలో వార్డుల్లోని ప్రధాన మురుగు కాలవల్లో మురుగును తొలగించేందుకు టెండర్లు ఖరారు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పురపాలక సంఘ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు. మురుగు కాలువలలో పూడికతీయుట చెత్త తొలగించుట వీధిలైట్లు తదితర పనుల గురించి పురపాలక సంఘ కార్యాలయ సిబ్బందితో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్నన పొందాలని ఎమ్మెల్యే సూచించారు.

# త్రిపురాంతకం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, నవంబర్ 4)

మండలంలోని వెల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో బైక్ పెట్రోల్ ట్యాంకి పగలడంతో 2 బైకులు మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన హనుమంతరావు కుమారుడు అరబోలు రాజు (20) మంటల్లో అధిక శాతం కాలిపోయాడు. మరో వ్యక్తి పార్షపు సునీల్‌కు గాయాలు అయ్యాయి. మరో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న త్రిపురాంతకం ఎస్ఐ శివ బసవరాజు సంఘటనా స్థలానికి చేరుకొని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మంత్రి ఆనంను కలిసిన జనసేన

**ఎఎస్ పేట మండల**
**కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)

దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని జనసేన పార్టీ ఎ.ఏస్.పేట మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి ఏ.ఎస్ పేట మండల ప్రధాన రహదారి పై వర్షం నీరు నిలువ ఉండి దాని కారణంగా వాహనదారులు, దర్గాకు వచ్చే యాత్రికులు పడుతున్న ఇబ్బందుల్ని మంత్రికి తెలియజేయడం జరిగింది. ఈ విషయం పై మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు తెలియజేసి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎ.ఎస్ పేట మండల జనసేన నాయకులు భాను చంద్ర , కోటయ్య, చంద్రారెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)**

సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా అధికారులు ఆ దిశగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం చూపకుండానే ఆయా అర్జీలను మూసి వేయకూడదన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాని సందర్భాలలో ఆయా అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీల పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 339 అర్జీలు అందాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి 127 అర్జీలు, మున్సిపల్ శాఖకు సంబంధించి 30 , పంచాయతీ రాజ్ కు సంబంధించి 51 , పోలీసు శాఖ కు సంబంధించి 6 అర్జీలు, సర్వే శాఖ 22 అర్జీలు, సెర్ప్ 19, పౌర సరఫరాల శాఖ 13 అర్జీలు వున్నాయి.

**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బధిరులు, అంధులకు కలెక్టర్‌చే మొబైల్ ఫోన్స్, లాప్‌టాప్‌ల పంపిణీ**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బధిర, అంధ విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 3,95,000 రూపాయల విలువ కలిగిన 10 మొబైల్ ఫోన్లు, 7 లాప్ టాప్ లను విభిన్న ప్రతిభా వంతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అందజేశారు. బేటీ బచావో బేటీ పడావో టోల్ ఫ్రీ నంబర్ల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సేవలకు సంబంధించిన ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నంబర్ల వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ వాల్ పోస్టర్‌ను జిల్లాలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లలో విధిగా ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్, జడ్పీ ఇంచార్జి సీఈవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి, డ్వామా పిడి గంగా భవాని, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డిసిపిఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పై సత్వర చర్యలతో బాధితులకు న్యాయం అందిచడయే లక్ష్యం

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 74 ఫిర్యాదులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, జాబ్ ఫ్రాడ్స్ మరియు ఇతర విషయాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని జాబ్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేస్తుండగా ఒక వ్యక్తి పరిచయం అయి ఎయిర్ పోర్ట్‌లో తనకు హెల్పర్‌గా జాబ్ ఇప్పిస్తామని చెప్పి తన వద్ద నుండి 35 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని, ఆ తర్వాత ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, ఇంకా పదివేల రూపాయలు పంపించు సమాధానం చెపుతానని మెసేజ్ పంపినట్లు, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తాళ్లూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం విభాగంలో పనిచేస్తున్న మేస్త్రీలను విధుల్లో కొనసాగించాలంటూ నిరసన ధర్నా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)**

పారిశుధ్యం విభాగంలో పని చేస్తున్న మేస్త్రీలను విధుల్లో కొనసాగించాలంటూ యూనియన్ నాయకులు సోమవారం మున్సిపల్ ఆఫీసు ఎదురు ధర్నా శిబిరం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఒంగోలు నగర కార్యదర్శి టి విజయ మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్‌లోని పారిశుద్ధ్యం విభాగంలో మేస్త్రిలుగా విధులు నిర్వహిస్తున్నారు కార్మికుల్ని కొనసాగించాలని, మేస్త్రి కార్మికుల కుటుంబాలకి న్యాయం చేయాలని చేయటం కోసం ఇక్కడ ఉన్న అధికారులు, వేస్తున్న విధుల్లో తీసుకోవాలని కోరారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు టి మహేష్ మేస్త్రి సంఖ్య అదనంగా ఉన్నారని పరిధిలో 106 మంది విధులు నిర్వహించకుండా, వేతనాలు తీసుకుంటున్నారని, మున్సిపల్ అధికారులు 106 మేస్తుల కార్మికుల్ని విధులను ఆపేయడం జరిగింది. ఈ విధానాన్ని సరైన కాదన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో మేస్త్రి వ్యవస్థ కొనసాగుతుంది. మేస్త్రిలు విధులు నిర్వహిస్తున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థలో ప్రభుత్వం ఎలాంటి సర్కులర్ కానీ, జీవో కానీ ఇవ్వకుండానే అధికారులు, ప్రజాప్రతినిధులు కార్మికులపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మేస్త్రీల సంఖ్య అదనంగా ఉన్నందునే వీరిని విధుల నుంచి ఆపుతున్నామని చెప్పడం జరిగిందన్నారు. అక్టోబర్ నెలలో విధులు నిర్వహించిన మస్టర్, ఆప్షన్ వేసి దీనివల్ల మేస్త్రిలుగా ఉన్న కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వాస్తవాన్ని పరిశీలన చేసి అక్టోబర్ నెల వేతనాలు ఇవ్వాలని, మేస్త్రీలకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర నాయకురాలు యు రత్నకుమారి, కార్మికులు కె ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, టీ వెంకట్రావు, రమేష్, నవీన్, అజయ్, ప్రశాంత్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయినను సన్మానించిన ఇమ్మడి కాశీనాథ్

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 4)**

ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌ను స్వాగతించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పి.ఎల్.పి యాదవ్, పి.నాగార్జున యాదవ్, బెల్లంకొండ రామకృష్ణ, ఐతా సుబ్బిశెట్టి, తిరుపతయ్య, మట్టం శ్రీను, జిల్లా బెల్లంకొండ గోపి, దుగ్గి రామిరెడ్డి, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్ షఫీ, ఆదిత్య, ఆది నారాయణ, అరుణ్, పిచ్చయ్య, శివ క్రిష్ణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.










# కుటుంబ సమేతంగా భైరవకోనలో ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 4)**

కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా సియస్ పురం మండలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం మైన భైరవకోనలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి సతీమణి దద్దాల మంజు భార్గవి కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వర స్వామి,నగరేశ్వరస్వామిలను దర్శించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అభిషేకం పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోలు జయరామిరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గోను రసూల్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 4)**

సియస్ పురం మండలం కోవిలంపాడు పంచాయతీకి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోను రసూల్‌రెడ్డి భౌతిక కాయాన్ని కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణయాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భువనగిరి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్, మిరియం వెంకటేశ్వర్లు చౌదిరి, బక్కా భాగ్యరాజు, బక్కా దేవరాజు, సైకం ఏడుకొండలురెడ్డి, వాకమళ్ల రాజశేఖర్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు మెంబర్ కలిసిన బుజ్జి బ్రదర్స్





**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 4)**

టిటిడి బోర్డు మెంబర్ నరేష్ కుమార్‌ని ఆయన నివాసంలో సోమవారం బుజ్జి బ్రదర్స్ మిత్రులు మడివాల, లీడర్, మునిరాజ్, శంకర్ గౌడ్ ఆయన కలిసి శాలువాతో సత్కరించారు.

# నేడు మంత్రి ఆనం కార్యక్రమాలు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 4)**

ఈ నెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరు సంతపేట నివాసం వద్ద తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ పై ఆత్మకూరు నియోజక వర్గ నాయకులతో సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొంటారు.

# కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు













(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 4)

మార్కాపురంలో కో -ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ 16వ నూతన బ్రాంచ్ ఆదివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ది గుంటూరు అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబుతో, కలిసి బ్యాంకును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అందులో నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లో ఏర్పాటు చేసిన బ్యాంకి పురోభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు అన్ని వర్గాల సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, పిఎల్‌పి యాదవ్, టీడీపీ నాయకులు మాలపాటి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సిటీలో వాహనాల తనిఖీలు

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 4)

శ్రీ సిటీ పరిధిలో పుత్తూరు ఎంవిఐ అధికారి చంద్రశేఖర్ వాహన తనిఖీలు ముమ్మరంగా చేశారు. ఈ దాడులు శని, సోమవారాల్లో నిర్వహించారు. ప్రధానంగా శ్రీ సిటీ పరిధిలో భారీ వాహనాలు ఉన్నప్పటికీ కొన్ని వాహనాలకు కీలకమైన రికార్డులు కూడా లేవని, ఈ కారణంగా రోడ్డు ప్రమాదం జరిగితే క్షతగాత్రుల పరిస్థితి విషమంగా తయారవుతోందని పలువురు వాపోయారు. ఇన్సూరెన్స్, ఫిట్నెస్, టాక్సీ కూడా చెల్లించిన వాహనాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు పట్టించుకోవడంలేదని సామాజిక మాధ్యమాల్లో, వివిధ దినపత్రికల్లో కథనాలు వచ్చాయి. స్పందించిన పుత్తూరు మోటార్ వాహనాల అధికారి చంద్రశేఖర్ ముమ్మర దాడులు నిర్వహించారు సుమారు 43 కేసులు నమోదు చేసి రూ. 2.37 లక్షల వరకు అపరాధ రుసుము వాహనాల యాజమాన్యం నుంచి వసూలు చేసినట్టు సమాచారం ఇలాంటి దాడులు మూడు మాసాల పాటు ప్రత్యేక డ్రైవ్ కింద నిర్వహిస్తే కార్మికులు, ఉద్యోగులు, మిగిలిన వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుందని శ్రీ సిటీ పరిధి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కనీసం రోడ్డు మీద నడప లేని వాహనాలను కూడా ఈ ప్రాంతంలో తిప్పుతుండాన్ని అధికారులు గుర్తించడం కూడా జరిగింది. మొత్తం మీద రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్ స్పందనకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీ నియంతృత్వ పోకడలను ప్రతిఘటిద్దాం

## - సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు
## - దేశం అన్ని రంగాల్లో ముందుందని ప్రగల్భాలు
## - అన్ని వర్గాలు రైతాంగానికి అండగా ఉండాలి
## - 26న ఒంగోలు సాంస్కృతిక సమ్మేళనం - జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 4)



దేశంలో రైతాంగం, ప్రజల పట్ల ప్రధాని మోడీ అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలను ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. దేశం ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే ముందు ఉందని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రధాని ప్రగల్భాలు పలుకుతున్నారని, దేశంలోని రైతాంగానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఒంగోలు సిపిఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్లో ఈనెల 26వ తేదీ జరగనున్న సాంస్కృతిక సమ్మేళనంపై రచయితలు, కవులు, ప్రజా నాట్యమండలి వంటి సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో సోమవారం ముందస్తు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని సంపదను 13 శాతం ఉన్న కార్పొరేట్ సంస్థలకు ప్రధాని మోడీ దోచి పెడుతునార్ని రన్నారు. దేశం ఆర్థికాభివృద్ధిలో చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లు ప్రగల్భాలు ప్రసార మాధ్యమాల ద్వారా చెబుతున్నారన్నారు. ఇటువంటి వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నిర్బంధాలపై సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈనెల 26న ఒంగోలులో సాంస్కృతిక సమ్మేళనం జరుగుతుందన్నారు, కవులు, రచయితలు, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేయటం సంతోషంగా ఉ ందన్నారు. కళలు ప్రయోజనం, ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా నాట్యమండలి ఏర్పాటు అయిందన్నారు. రైతాంగ ఉద్యమంలో ప్రజా నాట్యమండలి తన పాత్రను పోషిస్తుందని, కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. పడమటి గాలి రచయిత పాటిబండ్ల ఆనందరావు మాట్లాడుతూ రైతాంగ పోరాటాలపై ఈనెల 26న సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమం చేపట్టడం ముదావహమన్నారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, రైతులు, రైతు కూలిలు నానా ఇబ్బందులు పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ చిట్టచివరి స్థానంలో, అప్పులలో మొదటి స్థానంలో ఉందన్నారు. రైతాంగ పోరాటాలపై జరిగే సాంస్కృతిక సమ్మేళనంలో తాను నాటికను ప్రదర్శిస్తామని, అందుకు అవసరమైన నటులు ఇవ్వాలని కోరారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న మాట్లాడుతూ సాంస్కృతిక సమ్మేళనంలో ర్యాలీ చేపడితే ఒక కళారూపం, సభలో ఒక దృశ్య రూపకం వేస్తామన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఉబ్బా కోటేశ్వరరావు మాట్లాడుతూ అందరూ కలసికట్టుగా, సమన్వయంతో ముందుకు సాగితే సాంస్కృతిక సమ్మేళనం విజయం సాధిస్తుందని అందుకు ప్రజానాట్యమండలి కళాకారులు ముందు ఉంటారన్నారు. ఎపి ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ రచయిత పాటిబండ్ల ఆనందరావు రైతుకు సంబంధించిన నాటకానికి తాము సహకరిస్తామన్నారు. సభ సమయం, కళారూపాల ప్రదర్శనకు కేటాయించే సమయం తెలియజేయాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు మాట్లాడుతూ కళారూపాల ద్వారా ప్రజలలో చైతన్యం పెరుగుతుందని, సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమానికి సహకరిస్తామన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌరాణిక కళాకారుల సంఘం నాయకులు మిట్నసల శాంతారావు, మిడసల మల్లికార్జునరావు, పండు క్రియేషన్స్ శేషయ్య, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ కనమాల రాఘవులు, రెడ్ స్టార్ జిల్లా నాయకులు భీమవరపు సుబ్బారావు, సీఎన్ఎం కళాకారులు జ్యోతి, సురేఖ, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్, కళాకారులు సూదనగుంట హరిబాబు పాల్గొన్నారు.

# బురదమయంగా ఓల్డ్ షుగర్ ఫ్యాక్టరీ వీధి



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 4)

కంభంలోని ఓల్డ్ షుగర్ ఫ్యాక్టరీ వీధి ప్రమాదకరంగా మారింది. రాత్రి ఈ ప్రాంతంలో నీటి బోరు వేయడంతో ఆ నీటి బోరులో నుంచి వచ్చిన బురద నీరు రోడ్డంతా ప్రవహించి బురదమయంగా మారిపోయింది. దీంతో అటువైపు నుంచి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నడిచేందుకు కూడా అవకాశం లేకపోవడంతో ప్రజలు బోరు వేసిన యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..?

## రైతులకు అండగా ఉంటామని చెప్పిన మాట ఎటుపోయింది ?
## గత ప్రభుత్వంలో సరైన సమయానికి రైతుల ఖాతాలో డబ్బులు జమ ?



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 4)

అధికారం దక్కించుకోవడం కోసమై రాష్ట్ర ప్రజలకు రైతులకు ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పారు. ఇచ్చిన మాట మాటలకే పరిమితమైంది గాని ఇప్పటికీ నెవరకపోవడం కూటమి ప్రభుత్వం ఎంత వెనుకబడి ఉందో ఆలోచించాలి. కాబట్టి ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెంలోని సచివాలయం 1 జూనియర్ అసిస్టెంట్ గాయిత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న వంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మన్నే సాంబశివరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 4)

నవంబర్ 8న గిరిజనుల కోసం మరో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యంత పేదరికంలో మగ్గిపోతున్న గిరిజన బిడ్డల జీవితాల్లో మార్పులు తేవడాన్ని ఒక సవాల్‌గా తీసుకున్నామన్నారు. మరీ దుర్భర స్థితిలో ఉన్న కాలనీలను కొన్ని కంపెనీలు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. గిరిజనుల జీవితాల్లో మార్పులు తేవడంలో సర్వేపల్లిని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోసం అమలు చేస్తున్న అన్ని పథకాల ద్వారా వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com